











అభివృద్ధి పథంలో భీమవరం

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం
- విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృషి


పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భీమవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలోని భీమవరం పట్టణంతో పాటు వీరవాసరం, భీమవరం మండలాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టగా, పట్టణంలో దీర్ఘకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం కలిగింది. ఇందుకోసం తాడేరు గ్రామ శివారులో సుమారు 5 ఎకరాల భూమిని సేకరించారు. భీమవరం పట్టణంలో 40, వీరవాసరంలో 20, భీమవరం మండలంలో 20 గ్రామ సచివాలయాలను నిర్మించారు. వాటిల్లో 448 మంది సచివాలయ సిబ్బంది, 1,304 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. భీమవరంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రికి అవసరమైన 4 ఎకరాల భూమిని ఎమ్మెల్యే శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఉచితంగా ఇచ్చింది. అలాగే భీమవరం, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరమైన గునుపూడి సౌత్ డ్రెయిన్‌పై తాడేరు వద్ద శిథిలావస్థలో ఉన్న వంతెనను తొలగించి సుమారు రూ. 2 కోట్లకుపైగా వ్యయంతో కొత్త వంతెన నిర్మించడంతో ప్రజల కష్టాలు తీరాయి. పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణకు రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణంతో ప్రజలకు ఊరట కల్గింది. నియోజకవర్గం అభివృద్ధి అంతా ఒక ఎత్తయితే పేదల సొంతింటి కల నిజం చేయడానికి 6,505 ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో ప్రభుత్వం మరింత ప్రతిష్ట పెరిగింది. 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికైన గ్రంధి శ్రీనివాస్ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రోత్సాహంతో పేదలకు ఇందిరమ్మ కాలనీ పేరిట సుమారు 800 ఇళ్లు నిర్మించారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కోసం 120 ఎకరాల భూమిని సేకరించారు. బైపాస్ రోడ్డు ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కోట్లాది రూపాయల విలువ చేసే సుమారు 40 సెంట్ల సొంత భూమిని ఎమ్మెల్యే ఉచితంగా ఇచ్చారు.

తాగునీరు అందించడమే లక్ష్యం



భీమవరం పట్టణ ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని వాటర్ సరఫరా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. తాగునీటికి ఇబ్బందులు లేకుండా రెండు పూటలా నీటిని అందిస్తున్నాం. కొన్ని దూర ప్రాంతాలకు ప్రస్తుతం ట్యాంకర్లు ద్వారా నీళ్ల సరఫరా జరుగుతోంది. ఈ ప్రాంతాలకు కూడా పైపులైన్లు విస్తరించి నీళ్ల అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి కూడా పైప లైన్లు పనులు జరుగుతున్నాయి. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య అనేది లేకుండా వారికి శుభ్రమైన,రక్షిత తాగునీటిని అందించాలని తపనతో పనిచేస్తున్నాను.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, భీమవరం

విద్యార్థులు పోటీపడాలి

సాక్షి, భీమవరం: విద్యార్థులు పోటీతత్వం కలిగి ఉండాలని భీమవరం హెడ్ పోస్ట్ మాస్టర్ ఎస్ఎస్ ఆచార్యులు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక, తపాలా శాఖ సంయుక్త అధ్వర్యాన నిర్వహిస్తున్న తపాలా వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ అల్లు సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు వేసిన చిత్రాలు స్ఫూర్తినిస్తున్నాయని, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సైతం పోస్టల్ విధానంపై విద్యార్థులు మాట్లాడటం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం, ఎస్‌కే చాన్‌బాషా, పార్వతి, వి.కుమారి, వారణాసి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

భీమవరం అర్బన్: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడి విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని దిశ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ విజయలక్ష్మి సూచించారు. భీమవరం మండలం అనాకోడేరులోని డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈవ్‌టీజింగ్, దిశ యాప్, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు, అల్లూరి రవికుమార్ రాజు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గూడపాటి మిల్టన్, రేపాక వెంకన్నబాబు, వి.మెర్సీ నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

21న భీమవరంలో ప్రత్యేక లోక్ అదాలత్

సాక్షి, భీమవరం: ఈనెల 21వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్‌లో రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో భీమవరం ఆర్డీవో దాసి రాజు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు యు.వరప్రసాద్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కత్తిపీటతో గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

సాక్షి, భీమవరం: కత్తిపీటతో గాయపర్చిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు భీమవరం వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని మోగంటివారి వీధికి చెందిన శివ కోటేశ్వరరావు భార్యతో అదే ప్రాంతానికి చెందిన కొయ్యాని రాంబాబు మాట్లాడుతుండటంతో తన భార్యతో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించినందుకు అతను కొట్టి గాయపర్చాడని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేయగా, సీఐ అడబాల శ్రీను దర్యాప్తు చేస్తున్నారని వెంకటేశ్వరరావు చెప్పారు.



















పెద కాపవరం బాధితుల సమస్యలు పరిష్కరిస్తా


పెద కాపవరంలో బాధితులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: పెదకాపవరం బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మండలంలోని పెదకాపవరం గ్రామంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆక్రమణల్ని బుధవారం తొలగించారు. గురువారం ఎమ్మెల్యే ఆ ప్రాంతానికి వెళ్లి చేతకాని వాగ్దానాలు చేయడం విడ్డూరంగా ఉందని పీవీఎల్ విమర్శించారు. బాధితులు తమకు నిలవ నీడలేదని, అధికారులు అన్యాయంగా ఇళ్లను తొలగించారని శుక్రవారం పీవీఎల్ వద్ద మొరపెట్టుకున్నారు. బాధితుల్ని ఓదార్చేందుకు ఆ ప్రాంతానికి వెళ్లిన పీవీఎల్‌కు తమ గోడును పలువురు మహిళలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణల తొలగిస్తున్న సమయంలో పేదలకు ఇబ్బంది లేకుండా ఆక్రమణల్ని తొలగించాలని, గడువు ఇవ్వాలని అధికారులకు సూచించినప్పటికీ కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరితగతిని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉన్నందున ఆక్రమణల్ని ఆర్ అండ్ బీ, రెవిన్యూ అధికారులు తొలగించారని చెప్పారు. బాధితులకు పట్టా భూమి కేటాయిస్తామని పీవీఎల్ హామీ ఇచ్చారు. కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని 74 ఎకరాల్లో పట్టా కావలసిన వారికి ఇస్తామని, స్థానికంగా పంచాయతీ భూమి సర్వే చేయించి నెల రోజుల్లో కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, గ్రామ వైసీపీ అధ్యక్షులు కఠారి రామకృష్ణ(రాము), పాతపాటి శ్రీనివాసరాజు, కట్రెడ్డి మోహనరావు, కె.సుధాకర్, దత్తాడ అబ్రహాం, ఊసల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌కు శారీరక దృఢత్వం ఎంతో అవసరం


భీమవరంలో పోలీస్ పరేడ్‌ను పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు

సాక్షి, భీమవరం: పోలీస్ సిబ్బంది శారీరక, మానసికంగా దృఢంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని జిల్లా అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు అన్నారు. శుక్రవారం భీమవరం మార్కెట్ యార్డ్ ఆవరణలో సివిల్, ఏఆర్, హోం గార్డ్ పోలీస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన పరేడ్‌ను పర్యవేక్షించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలన్నారు. డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో ప్రతి శుక్రవారం సిబ్బంది సంక్షేమ దివాస్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమములో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.











































రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

సాక్షి, భీమవరం: 10వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ సీనియర్ మెన్, ఉమెన్, 7వ రాష్ట్రస్థాయి యూత్ (అండర్–23) మెన్, ఉమెన్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జీఎస్‌వీ కృష్ణమోహన్ తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో కాకినాడలో రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.











న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు



భీమవరంలో నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులు

సాక్షి, భీమవరం: కోర్టుల్లో ఫైల్ చేసే అన్ని రకాల పిటిషన్లపై న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన రూ.20 స్టాంప్‌ను అతికించేలా అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టంలో సవరణలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బార్ అధ్యక్షుడు మొగళ్ళ వెంకటరమణారావు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి పాకా రమేష్‌బాబు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకుంటే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా ప్రతినిధి ఉమారాణి, జాయింట్ సెక్రటరీ మేకా శివప్రసాద్, గూడూరు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.







లయన్స్ సేవలు అభినందనీయం

ఉండి: లయన్స్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తుల ఆకలి తీర్చడం మన కనీస భాధ్యత అని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మీ, కన్నెగంటి రూత్‌కళ అన్నారు. హంగర్ కార్యక్రమంలో భాగంగా ఉండిలోని పలువురు నిరాశ్రయులకు, వృద్ధులకు ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజిక కార్యక్రమాల నిర్వహణలో లయన్స్‌క్లబ్ ఎంతో ముందందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సత్తి బ్రహ్మారెడ్డి, గొట్టుముక్కల రాము, కాగిత మహంకాళి, బొండాడ కేశవరావు, సుబ్బరాజు, భూపతిరాజు హరనాధ రాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.



ఉండిలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు









ధన్వంతరీ హోమం

కాళ్ల: కాళ్లకూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తనది జలాభిషేక పూర్వక పవిత్రోత్సవాలు గత 5 రోజులుగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 5వ రోజైన శుక్రవారం వేదమంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రధాన అర్చకులు సింహాద్రి అప్పలాచార్యులు, నరసింహాచార్యులు, వేద పండితులు ఫణి కుమార్ శర్మ వెంకటరమణ ఆచార్యత్వమున స్వామి, అమ్మవార్లకు దేవాదాయ ధర్మదాయ శాఖ ధర్మ ప్రచారంలో భాగంగా విశ్వశాంతికై లోక కల్యాణార్థం ధన్వంతరి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోకా అరుణ్ కుమార్, దేవస్థానం చైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు

నేడు పలు సేవా కార్యక్రమాలు

వీరవాసరం: భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వీరవాసరం మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు తూర్పు చెరువు సెంటర్ వద్ద వీరవాసరంలో కేక్ కటింగ్, వృద్ధులకు చీరల పంపిణీ, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

యూటీఎఫ్ కాళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా స్వామి, శంకర్



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వామి మాస్టార్‌ను సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కాళ్ల: యూటీఎఫ్ కాళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బొబ్బిలి రాజమౌళి కోటేశ్వర స్వామి, ఎం.శంకర్రావులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం రాత్రి యూటీఎఫ్ కాళ్ల మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు సమక్షంలో కాళ్ల మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం జరిగే పోరాటాలలో ఈ కొత్త కార్యవర్గం విస్తృతంగా పాల్గొని ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు పొందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, మండలంలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అతిథులు చేతుల మీదుగా సత్కరించారు.

పండుగలా జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో జరుగుతుందని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పులూరులో ఎంపీటీసీ సభ్యుడు నిమ్మల కేశవకుమార్(బాలు) ఆధ్వర్యాన వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం ప్రజలకు వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందిస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే ప్రతి కార్యక్రమం నూటికి నూరు శాతం ప్రజా సంక్షేమం కోసమేనని అన్నారు. అందుకే మనమంతా ఆయనను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రా దుర్గారావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కుంచాడ వెంకటేశ్వరరావు, దేవస్థానం చైర్మన్ యర్రా వెంకట సుబ్బారావు, బద్దే రాజేష్, దేవబత్తుల పాలు, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణ, డాక్టర్లు కీర్తన, సాయిచంద్ర, సచివాలయాల మండల కన్వీనర్ బి.రామకృష్ణ, ఎంపీడీవో ఏవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఇంటి ముంగిటకే వైద్యం

పాలకోడేరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఇంటి ముంగిటకే మెరుగైన వైద్యం అందుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. విస్సాకోడేరులో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పీవీఎల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, ఉండి ఏఎంసీ ఉపాధ్యక్షుడు చేకూరి రాజా నరేంద్ర కుమార్, పెన్మత్స శ్రీనివాసరాజు, కటిక శ్రీదేవి, పిన్నమరాజు పృధ్వీరాజు, సామంతపూడి బాబు, సహదేవరాజు, దుండి అశోక్ బాబు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, కే నాగలక్ష్మి, కాటూరి శాంతకుమారి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డి ఆర్ స్వర్ణలత, ఆరేపల్లి శ్రీనివాస్, భూపతి రాజు వంశీకృష్ణంరాజు, గెద్దం జోషి, పెనుమాల రిచి, గుండు నాగేశ్వరరావు, బొక్కా రాంబాబు, పాలా రాధాకృష్ణ, చెల్లబోయిన పాపారావు, సర్పంచ్‌లు జంగం సూరిబాబు, గొట్టుముక్కల శివాజీ రాజు, ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రోగులు పాలిట ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చినమిల్లి రంగమ్మ నాయుడు డాక్టర్ స్వర్ణ నిరంజని, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీ తులసి, షోడదాసి నరేష్ నాయకులు కార్యకర్తలు వలంటీర్లు, అంగనవాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉండి: ఉప్పులూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లు అందిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు



ఆకివీడు: అయిభీమవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పౌష్టికాహారం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



పాలకోడేరు: విస్సాకోడేరులో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు



వీరవాసరం: అండలూరులో నిర్వహించిన వైద్య శిబిరంలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

ఆకివీడు: ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు జరుగుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు చెప్పారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి సామ్రాజ్యం, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు అన్యం కృష్ణ, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కనుమూరి అబ్బాయిరాజు, మండల, పట్టణ జేసీఎస్ కన్వీనర్లు పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, పాగొల్లు రాజు, కమతం మహేష్, కనుమూరి అప్పలరాజు, రాంబాబు, గొట్టుముక్కల బాబ్జీరాజు,కనుమూరి తస్సేల్ రాజు, ఆకివీడు కౌన్సిలర్లు, ఎంపీడీఓ కందుల వాణి, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణం

వీరవాసరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. అండలూరు గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. శిబిరంలో సుమారు 550 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీటీసీ బొల్లెంపల్లి శ్రీను, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, పాతగొలుసుల భోగేశ్వరరావు, పి.జ్యోతి, సుజాత రాణి, దుర్గాప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యాన్ని చేరువ చేస్తున్నారని జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య బృందాలను ఇంటింటికీ పంపించి రోగులను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేయడమే కాకుండా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న రోగులను ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించి పేదలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపీటీసీలు తేలి జోషప్ రవికుమార్, కేతా నాగమణి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణా తరగతులు

సాక్షి, భీమవరం: పాఠశాల విద్యార్థులకు దసరా సెలవులు సందర్భంగా భీమవరం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. 10 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కథలు వినడం, పుస్తకాలు చదవడం, పుస్తక సమీక్ష, కథలు చెప్పడం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

సీఎం జగన్ పథకాలు దేశానికే ఆదర్శం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పాందువ్వలో గడపగడపకు మన ప్రభుత్వం



పాందువ్వలో సంక్షేమ బ్రోచర్‌లు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం పాందువ్వలో మూడవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలు పొందిన లబ్ధికి సంబంధించిన సంక్షేమ బ్రోచర్‌లను వారికి అందించి వారికి ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి,ఆర్థిక ప్రగతి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగిందని అన్నారు. గ్రామస్థాయిలో సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ వంటివి నిర్మాణం చేయడంతో గ్రామాలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. లక్షలాది ఉద్యోగాలు కల్పించి ఎంతోమంది యువత జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఇంతగా ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు విమర్శించడం వారి అజ్ఞానానికి సూచనగా కనబడుతుందన్నారు. మంచి, మానవత్వంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన నిలబడితే కుట్ర, కుతంత్రాలు, మోసంతో ప్రతిపక్షాలు అధికార దాహం కోసం అల్లాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, గ్రామపార్టీ అధ్యక్షుడు అల్లూరి రాంబాబురాజు, గొంతే హరీష్, కరిమెరక శివనాగరాజు,అంగర రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్లు గుడు నాగేశ్వరరావు, గడ్డం భాగ్యరాజు, సోడదాసి శ్రీనివాస్, గాతల వెంకన్న, కంద్రిక రాంబాబు, చిట్టిబాబు, దెందుకూరి నర్సింహరాజు,పెన్మత్స సుబ్బరాజు, అరివెల్లి బలరాముడు, ముదునూరి సుబ్బరాజు, ఆరేడు సర్పంచ్ కర్రెడ్డి బ్రహ్మానందం,కడలి శ్రీనివాస్, జీ సుందర్‌కుమార్, గాతల వెంకన్న,నేతల సుబ్బారావు, నేతల పాపారావు, గులిపిల్లి సుబ్బారావు,దవిలి అప్పారావు, దవిలి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పక్కా డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు



ఆకివీడు సంతపేటలో డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: మండలంలోని స్థానిక సంతపేటలోని ఏళ్ల తరబడి నిరీక్షణ చేసిన ప్రజలకు డ్రెయినేజీల సౌకర్యాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు కల్పించనున్నారు. స్థానిక 5,6 వార్డుల్లో రూ. 10.50 లక్షల వ్యయంతో మూడు డ్రెయిన్ల నిర్మాణానికి శుక్రవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ బీసీలు అధికంగా ఉండే ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వం, పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పడిన సంతపేట ప్రాంతానికి సరైన సీసీ రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజా అవసరాలు తీర్చే జగనన్న ప్రభుత్వంలో రూ. 3.50 లక్షల వ్యయంతో మూడు డ్రెయిన్ల నిర్మాణాన్ని ఒకేసారి చేపడుతున్నామని చెప్పారు. సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే. రసూల్‌బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, దేవస్థానం డైరెక్టర్ కుంకట్ల దానయ్య, వార్డు కౌన్సిలర్ తిరుమారెడ్డి మాధవి, వార్డు కన్వీనర్ కుంచాడ బాబ్జీ, శ్రీహరి, మోరా శ్రీనివాసరెడ్డి, ఎస్కే. హుస్సేన్, లక్ష్మణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): మానవ సేవే మాధవ సేవ అని వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, మాజీ కౌన్సిలర్ నల్లం రాంబాబు అన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద కోడే వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యాన 50 మంది పేదలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా సమితి అధ్యక్షుడు కోడే యుగంధర్, సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ కోడే విజయలక్ష్మి మాట్లాడుతూ 3 రోజులపాటు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని, 14న 400 మంది మహిళలకు కామాక్షి అమ్మవారి దేవస్థానం వద్ద చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు యింటి సత్యనారాయణ, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పేరిచర్ల సత్యనారయణ రాజు, అన్సారీ, గాదిరాజు రామరాజు పాల్గొన్నారు.